దుండిగల్ : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు



కూకట్‌పల్లిలో ఆలయంలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లిలో రావణాసుర దహనంలో ఎమ్మెల్సీ కూర్మయ్యగారి నవీన్‌కుమార్, మాజీ కార్పొరేటర్ రంగారావు, తదితరులు



కూకట్‌పల్లి రామాలయంలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, రంగారావు, రాజేశ్వర్‌రావు, తదితరులు

ఘనంగా దసరా వేడుకలు

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు

మాదాపూర్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని కాకతీయ హిల్స్ కాలనీలో శ్రీదేవీశరన్నవ రాత్రి ఉత్సవాల్లో వేంకటేశ్వరస్వామి దేవాలయంలో అమ్మవారి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ అరెకపూడి గాంధీ, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్: దసరా ఉత్సవ కమిటీ ఫౌండర్ చైర్మన్ పన్నాల హరీశ్‌రెడ్డి, ప్రీతంరెడ్డి, సాయినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ..

మాదాపూర్: హఫీజ్‌పేట్‌లోని హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రావణ దహనం చేసిన రామతీర్థం మనుమలు, విజయలక్ష్మి జ్యువెల్లర్స్ అధినేత ములుగు వెంకటేశ్‌చారి, రవికుమార్‌చారి, హరీశ్‌కుమార్‌చారి

దుండిగల్ : ఎమ్మెల్యే వివేకానంద్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

మియాపూర్/దుండిగల్/బాలానగర్/మాదాపూర్, అక్టోబర్ 13 : దసరా వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాల నడుమ నిర్వహించారు. ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. దుర్గమ్మ మంటపాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి చివరి రోజు పూజల్లో పాల్గొన్నారు. ఆలయాల ఆవరణలో జమ్మిచెట్టులను ఏర్పాటు చేసి పూజించారు. కాగా, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాల్లోని పలు దేవాలయాల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు పూలు చేశారు. కూకట్‌పల్లి ఆలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కూర్మయ్యగారి నవీన్‌కుమార్ సహా కార్పొరేటర్లు, నేతలు పూజల్లో పాల్గొన్నారు. జమ్మిచెట్టుకు పూజలు చేసి బంగారాన్ని పరస్పరం పంచుకున్నారు. ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, రాజేశ్వర్ రావు, గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు సహా ఇతర నేతలు రావణాసుర దహనంలో పాల్గొన్నారు. ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.

దుండిగల్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో దసరా ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. సాయంత్రం ప్రధాన ప్రాంతాల్లో జమ్మిచెట్టుకు పూజలు చేసి, జమ్మిని పంచుకుని ఒకరికొకరు అలయ్, బలయ్ తీసుకున్నారు. కాగా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్‌రాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్)ను కలిసి శుభాకాంక్షలు తెలుపగా, ఎమ్మెల్యే వివేకానంద్‌ను, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మియాపూర్: దసరా ఉత్సవ కమిటీ ఫౌండర్ చైర్మన్ పన్నాల హరీశ్‌రెడ్డి, ప్రీతం రెడ్డి, సాయినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ రమ్యగ్రౌండ్స్‌లో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రావణాసుర దహన కార్యక్రమాన్ని నిర్వహించి పటాకులు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో నర్సరెడ్డి, తులసీరెడ్డి, కోటేశ్వర్‌రావు, రమేశ్, పవన్, చిన్న, గాలిరెడ్డి, హుస్సేన్, శ్రీనివాస్, వర లక్ష్మి పాల్గొన్నారు.

బాలానగర్:దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కార్పొరేటర్లు ముద్దం నర్సింహయాదవ్, పండాల సతీశ్‌గౌడ్, ఆవుల రవీందర్‌రెడ్డిలు తమ శ్రేణులతో కలిసి బొకేలు అందజేసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌కు టీపీసీసీ ప్రొటోకాల్ కమిటీ సెక్రటరీ సూరజ్‌తివారి బొకే అందజేసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

మియాపూర్:రావణాసుర దహనంలో పీఏసీ చైర్మన్ గాంధీ, కార్పొరేటర్ రోజాదేవిరంగారావు



బాలానగర్ : టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌కు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్న టీపీసీసీ ప్రొటోకాల్ కమిటీ సెక్రటరీ సూరజ్‌తివారి

మియాపూర్: పీఏసీ చైర్మన్ గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస్‌రావు, ఉప్పలపాటి శ్రీకాంత్, రఘునాథ్‌రెడ్డి ఇతరులు



మియాపూర్: వివేకానందనగర్ డివిజన్‌లో జమ్మిచెట్టు పూజలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ మాధవరం రోజాదేవిరంగారావు

దుండిగల్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



బాలానగర్ : కూకట్‌పల్లిలో కుర్మయ్యగారి కొండల్‌రావుకు బొకే అందజేసి దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ నర్సింహయాదవ్



దుండిగల్ : శంభీపూర్‌లో జరిగిన దసరా వేడుకల్లో పాల్గొన్న దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ

బాలానగర్ : రావణాసురుడి ప్రతిమను దహనం చేస్తున్న భక్తులు

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

మాదాపూర్‌లోని శిల్పారామంలో బతుకమ్మ, దసరా, సారీస్ ఆఫ్ ఇండియా ఉత్సవాలు సందడిగా సాగాయి. దసరా ఉత్సవాలలో భాగంగా శనివారం శిల్పారామం ప్రత్యేక అధికారి జీ కిషన్ రావు సందర్శకులతో కలిసి జమ్మి పూజ నిర్వహించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ప్రముఖ కూచిపూడి నాట్య గురువులు అభినయ వాణి నృత్యానికేతన్ నిర్వాహకులు బాల త్రిపురసుందరి శిష్య బృందం ప్రదర్శించిన 'నవదుర్గ' నృత్య ప్రదర్శనలు, అజయ్ చక్రవర్తి బృందం ప్రదర్శించిన 'మహిషాసుర మర్దిని' నృత్యరూపకాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.

– కొండాపూర్, అక్టోబర్ 13

కేంద్ర ప్రభుత్వ వైఖరితోనే ప్రొఫెసర్ సాయిబాబా మృతి

దుండిగల్/జగద్గిరిగుట్ట, అక్టోబర్13:నిరంకుశ మతోన్మాద పాలన వల్లనే ప్రొఫెసర్ సాయిబాబా అకాల మరణం చెందారని, ఆయన చావుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని సీపీఎం పార్టీ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా మృతి నిమ్స్‌లో ఈనెల 12న తుదిశ్వాస విడిచిన నేపథ్యంలో ఆదివారం షాపూర్‌నగర్‌లోని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాళలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అంజయ్య, స్వాతి, సత్యం, దేవదానం, జాకీర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

– జగద్గిరిగుట్ట : నమ్మిన సిద్ధాంతాలు, ప్రజా సమస్యలపై పోరాడిన ప్రొ.సాయిబాబా జీవితం గొప్పదని సీపీఐ నేతలు అన్నారు. ఉస్మానియాలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఆయనకు ఆదివారం జగద్గిరిగుట్టలో నివాళులర్పించారు. శరీరం సహకరించని వైకల్యంలోనూ ఉన్నత విద్య, బోధనా వృత్తితోపాటు ప్రజాసమస్యలపై పోరాడారని కొనియాడారు. సుదీర్ఘకాలం జైలులో ఉంచడంతోనే ఆయన అనారోగ్యంతో చనిపోయాడన్నారు. సమస్యలపై ఉద్యమించేవారిని వేధించడం తగదన్నారు. ఉమామహేశ్, హరినాథ్, సోమన్న, ప్రభాకర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట : జగద్గిరిగుట్టలో సాయిబాబా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నేతలు

ఎంబీఏ పరీక్ష ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 13: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (డే) రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

రాజరాజేశ్వరిదేవిగా అమ్మవారు

దేవి శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని శనివారం ఫతేనగర్ జవహర్‌నగర్‌కాలనీలో కనకదుర్గదేవి, శీతలాదేవి, కాళికాదేవి ఆలయ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఆలయ పూజారి దోర్భల కాశీనాథ్‌శర్మ నేతృత్వంలో వేడుకలు వైభవంగా జరిగాయి. 10వ రోజు అమ్మవారిని రాజరాజేశ్వరిదేవిగా అలంకరించారు. బాలానగర్ కనకదుర్గ ఆలయంలో కనకదుర్గ అమ్మవారికి భక్తులు ప్రత్యేక అలంకరించి పూజలు చేశారు. పూజల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

– బాలానగర్, అక్టోబర్ 13

ఆధ్యాత్మికతతో పాటు సేవా కార్యక్రమాలకు పెద్దపీట

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేస్తున్న సీఎస్ఆర్ మూర్తి

అల్లాపూర్,అక్టోబర్13:శ్రీశృంగేరి శారద పీఠం జగద్గురు ఆదేశానుసారం ఆధ్యాత్మిక కార్యక్రమాలతోపాటు సేవా కార్యక్రమాలకు కూడా పెద్దపీట వేస్తున్నామని మోతీనగర్ శ్రీశృంగేరి శారద శంకమఠం ధర్మకర్త సీఎస్ ఆర్‌మూర్తి పేర్కొన్నారు. సువర్ణ భారతి మహోత్సవం సందర్భంగా శంకర మఠం ఆవరణలో అర్హులైన 14 మంది పేద విద్యార్థులకు రూ.6 నుంచి రూ.25వేల చొప్పున మొత్తం రూ.2లక్షల స్కాలర్‌షిప్‌లు అందించామని తెలిపారు.ఈ సందర్భంగా సీఎస్ఆర్‌మూర్తి మాట్లాడుతూ.. శ్రీ శృంగేరి శారద పీఠం ఆధ్యాత్మిక కార్యక్రమాలతోపాటు అర్హులైన పేదలకు పలు సేకార్యక్రమాలు నిర్వహిస్తోంది. అదే తరహాలో శారద పీఠం జగద్గురు ఆదేశానుసారం మోతీనగర్ శృంగేరి మఠంలో కూడా గత ఆరు నెలలుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరం,వేద పాఠశాలకు రూ.లక్ష ఆర్థిక సాయం, ఇప్పుడు విద్యార్థులకు రూ.2లక్షల విరాళం అందించామన్నారు.